# నిత్య శంకితుడు

ఆర్. ఏ. జి. కృష్ణమూర్తి

ఏనుగుల్ని పాటబెట్టుకున్న పెద్ద పులిని ఒక తుపాకి గుండుతో పట్టపగలు కొట్టి చంపి, సర్కారు బహుమతులు పొందిన సర్ వీరవెంకట శివరామకృష్ణయ్యగారికి మనవడుగా బుట్టిన 'శ్రీపతి'లో అటు తాత గారి గుణాలు గాని, ఇటు తప్ప తాగి, భార్యను చిత్తుచేసే తండ్రిగుణాలు గాని మచ్చుకైనా లేకపోయినా, సర్వలక్షణ పిరికి సంపన్నుడుగా కావలసిన లక్షణాలన్నీ మూర్తీభవించి వున్నాయి.

"జీవిత మెంతో భయంకరమైనది" అంటాడు శ్రీపతి. శ్రీపతి జీవితమంతా భయాలతోనే గడిచింది. చిన్న పిల్లాడుగా వుండేప్పుడు చీకటిని చూచి ఎంత భయపడేవాడనీ! "చీకటిలో కంటికి కనపడకుండా ఎన్ని తేళ్ళూ, పాములూ, దెయ్యాలూ, భూతలూ... ఇంకా ఏమేమున్నాయో!" అని గడగడ వణికిపోయేవాడు శ్రీపతి. ఎప్పుడూ అమ్మను వదిలేవాడు కాదు. వంటింట్లో వున్నప్పుడు, పెరట్లో కెళ్ళినప్పుడు, ప్రక్కింటికి కెళ్ళినప్పుడు, పేరంటానికెళ్ళినప్పుడు "తోకంబడినారాయణా" అని కొంగుబట్టుకొని అమ్మ వెనకాలే తయారయేవాడు. రాత్రి యింటి పనులన్నీ చక్కబెట్టుకుని అమ్మ వచ్చేవరకూ శ్రీపతి అలాగే మేలుకూర్చుని, అమ్మ వచ్చిన తర్వాత ఆమె లేచి వెళ్ళకుండా చెయ్యి కళ్ళతో కాపలా కాచేవాడు.

అన్నిటికంటే శ్రీపతికి భయం వాళ్ల నాన్నను చూచినప్పుడు. ముఖ్యంగా వాళ్ల నాన్న రాత్రిపూట క్లబ్బునుంచి బాగా తాగివచ్చి, సిగరెట్లు కనీ, దానికనీ, దీనికనీ బయటకి పంపినప్పుడు, ఆ చీకటిని చూచి మూర్ఛపోయినంత పనయ్యేది శ్రీపతికి.

శ్రీపతి నాన్న తాగి, అమ్మను ఎప్పుడూ కొడుతుంటాడు. ఒక్కోసారి తాగకపోయినా కొడుతూంటాడు. అది ఆయన దినచర్యలో ఒక భాగమైపోయింది. భార్యను కొట్టడంలో అతనుపయోగించే హింసాత్మకమైన పద్ధతులు చూచి, శ్రీపతికి ఆ భయంలో తెరచిన నోరు తెరచినట్టే వుండిపోయేది. ఆ బాధలు పడలేక వాళ్ళమ్మ మొగుణ్ణి శాపనార్థాలు పెట్టి, "నేను ఏనుయ్యో, గొయ్యో చూచుకొని చచ్చిపోతాను. అదే నా ఆఖరి కోరిక" అని తెగవేసి చెపుంటే శ్రీపతి ముఖం భయంతో పాలిపోయేది. తల్లి అప్పుడప్పుడూ కొడుకును హెచ్చరించేది కూడాను,—"నాన్నా. నీకు నీవు జాగ్రత్తగా వుండటం నేర్చుకో, నేను యిక ఎన్నో రోజులు బ్రతకను, ఆ తర్వాత నిన్ను చూసేవాళ్ళెవ్వరూ వుండరు" అని. ఆరాత్రి తన తల్లి చనిపోతే, అమ్మ శవాన్ని నాన్న తీసుకుపోయి తగలపెట్టి వచ్చినట్టు కలగని, చేతులతో పక్కంతా వెతికేవాడు అమ్మ కోసం. ఇంత పిరికివాడు గాబట్టే స్కూల్లో పిల్లలు "పిరికి శ్రీ (పతి)" అని "పి. శ్రీపతి" అనీ పిలిచేవాళ్ళు.

శ్రీపతిని వాళ్ళనాన్న కొటినప్పుడు తల్లి పరుగెత్తుకొచ్చి పిల్లాడ్ని లాక్కుని హృదయానికి గాఢంగా హత్తుకుని, ప్రేమతో ముద్దాడేది ఆమె "భర్త కోపానికి యిదే ప్రతీకారము" అని తృప్తిపడేది ఒకవిధంగా. కోపంతో గట్టిగా అరిచేది "యీ విధంగా కొట్టి పిలాడికి జ్వరం వచ్చి చస్తే మీరు సుఖంగా బ్రతకొచ్చు" అని.


"ఇలా కొట్టుకుంటే బిడ్డ చావకేం జేస్తాడు" అనుకుని గాయాలకు కట్టుకట్టి పక్కమీద పడుకోబెట్టి ప్రక్కనే కూర్చుంటే "యిప్పుడు వచ్చినా భయంలేదు" అనుకునేవాడు శ్రీపతి మనస్సులో. మళ్ళీ జ్వరం-చావు యివన్నీ మెదడులోకి రాగానే, గుండె కొట్టుకుంటూందో లేక ఆగిపోయిందో నని ఒక్కసారి చెయ్యిపెట్టుకుచూచి, అదేవిధంగా నాడి ఆడుతూందో లేదోనని చూచుకునేవాడు. అవి రెండూ సరిగానే పని చేస్తున్నాయని నిశ్చయించుకున్నాక "హమ్మయ్య" అనుకునేవాడు.

శ్రీపతి కొంచెం పెద్దయ్యాక భయం తగ్గిపోవడం అలావుంచనిచ్చి, యింకా ఎక్కువగావడం మొదలెట్టింది. ఇప్పుడు శ్రీపతికి సూర్యుడు, భూమి, గాలి అన్నా కూడా భయమే. గాలి ఎక్కువగా వీస్తున్నపుడు తనకి పడిసెంపట్టి బాధించబోతోందనీ, సూర్యుడు బాగా వడిసెత్తిన వున్నపుడు తను వడదెబ్బ తగిలి చనిపోతాడనీ, యీ భూమినిండా అంటువ్యాధులే కాబట్టి సాధ్యమైనంతవరకూ దానికి తగులకుండా వుండే ఏర్పాటేదో చేసుకోకుంటే ఆతర్వాత చింతించి ఏమీ లాభంలేదనీ... యిలాంటి ఆలోచనల్తో సతమతమై పోతూండేవాడు శ్రీపతి. శ్వాస బాగా పీల్చే ధైర్యం బొత్తుగా లేదు అతనికి.

"అవునుమరి. గాలింగా మనకంటికి కనపడని సూక్ష్మజీవులెన్నో వున్నాయిగా. అవన్నీ కడుపులోకి పోవూ"

శ్రీపతికి వుండే స్నేహితులు ఒకరో, యిద్దరో. ఆమాటకొస్తే, లేరనే చెప్పాలి. స్నేహితులతో చేరితే కాఫీ హోటళ్ళకీ, పేకాటక్లబ్బులకీ, బ్రాందీషాపులకీ లాక్కెళ్తారు అందుకనే స్నేహితులకీ, శ్రీపతికీ చాలా దూరము. సంఘంలోని కట్టుబాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అతిక్రమించడు. "ఆదర్శ పౌరుడు" అని పేరుగాంచాడు. "రోడ్డుమీద ఎడమవైపుకే పొమ్ము" దగ్గర నుంచి "భోజనము చేయునప్పుడు మౌనముగా నుండుము" వరకూ అన్ని విధులనూ, సూత్రాలనూ సక్రమంగా, నియమబద్ధంగా పాటించేవాడు. ఒక్కొక్కప్పుడు శ్రీపతి తనకు

కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు) మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం
వెం (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం
Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st, Seven wells
Madras-1.

అకాలనెరసి బట్టను ఆపుటకు
కాష్మీర్-కుసుమం
మీ ఇష్టమైన నూనెలో నానవేంది
యునైటెడ్ కన్సెర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.
చర్మ ఉపద్రవములకు, అపాయములకు
అత్యున్నతమైన సుగంధ ములాము
సాంటలక్స్
గజ్జి, పుండ్లు, కాటులు, మొటిమలు

# ★ నిత్యశంకితుడు ★

తెలియకుండా సంఘంలోని పద్ధతులను అతిక్రమించి దానికి అన్యాయము తలపెట్టిన వాడినౌతానేమోనని ఎంతో భయపడిపోయేవాడు.

* * *

శ్రీపతి తన వివాహ విషయంలో ఎప్పుడూ శ్రద్ధ తీసుకోలేదు. తల్లి కూడా చనిపోయింది గాబట్టి ఈ విషయాన్ని యింకెవరూ పట్టించుకొనేవాళ్లు లేరు. కాని, నలుగురూ చేసే పనిని, తాను చేయకుండా వుంటే, అందరూ వేలెత్తి చూపుతారేమోనని భయపడి శ్రీపతి తన దూరపు బంధువుల సహాయంతో గృహస్థుడయ్యాడు.

తాళికట్టిన మరుక్షణంనుంచే భార్యను గురించి కూడా భయపడడం ప్రారంభించాడు "లేకుంటే తనని అప్పుడే పాలు చేసుకుంటేమో.. ......తనంటే యిష్టంలేక మరొకడితో లేచిపోతుందేమో......" ఈ ఆలోచన రావడంతో వంటింట్లోకి పోయి చూశాడు. భార్య లేదు. శ్రీపతి గుండెలు కొట్టుకోవడం మొదలెట్టాయి "ఇంకేముంది మోసపోయింది!! ఎవడితోనో లేచిపోయింది ఎవడితో పోయుంటుంది చెప్మా" అనుకుంటూ దొడ్డంతా వెతికాడు. కనబడలేదు. యిల్లంతా గాలించి వీధిగదిలోకి వచ్చాడు. కిటికీవద్ద నిలబడి రోడ్డులోకి చూస్తూంది భార్య. శ్రీపతి గుండెలు తిరిగి పనిచేయడం మొదలెట్టాయి దగ్గరకు వెళ్లి నెమ్మదిగా "కిటికీవద్ద ఎప్పుడూ నిలబడకూడదు ఈ పేటలో వుండేవాళ్ళంతా రౌడీలు. ఏ కాలం ఎట్లా ఉంటుందో మనం చెప్పలేము తర్వాత..... కూరగాయలమ్ముకొనే వాళ్ళనూ, రిబ్బన్లవాడినీ యింట్లోకి రానివ్వకు వాళ్ళంతా దొంగలముఠాకు చెందిన వాళ్లు" అని కూడా హెచ్చరించాడు

శ్రీపతికి యిలాంటి వింత భయాలూ— వీటితో కూడా పాతకాలపు మూఢనమ్మకాలూ-అన్నీ వుండేవి. వయస్సు వచ్చేకొద్దీ అవి బాగా వేళ్లు పాతుకుపోయాయి ముప్ఫయ్యోపడిలో పడేప్పటికి శ్రీపతి ఆచారాల్లోనూ, నమ్మకాల్లోనూ, అనుమానాల్లోనూ—సనాతనులైన ముసలి వితంతువులను కూడా మించిపోయాడు

ఇంట్లోంచి బయలుదేరేప్పుడు తుమ్మిన శబ్దం చెవులపడితే చాలు, ఆ నాటికి ప్రయాణం విరమించేసేవాడు 'పాము' అనేమాట వినబడితే తక్షణం సర్పసంహారకుడైన పక్షీంద్రుడ్ని స్మరణచేసుకోవడం, బలి పలికినప్పుడు "కృష్ణ కృష్ణ" అనుకోవడం అతనికి పరిపాటైపోయాయి ఈ నమ్మకాలతో శ్రీపతి రోజూ ఎంతో బాధపడుతున్నా వాటిని వదిలేందుకు భయపడిచచ్చేవాడు

* * *

శ్రీపతికి పిల్లలు పుట్టిన తర్వాత పట్టుకున్న కొత్తభయాలతో పాతవాటినిగురించి ఆలోచించేంత తీరిక లేకపోయింది పిల్లల్ని గురించిన భయాల్లో శ్రీపతి నిద్రాహారాలు లేకుండా బాధపడుతుండేవాడు. పిల్లలు ఇలూ, వాకిలీ అంతా తిరుగుతుంటూ పరుగెత్తుతుంటారు. మెట్లు పూరికే ఎక్కుతారు. చెట్లెక్కి కోతికొమ్మచ్చి ఆటలాడతారు. కాని వాళ్ళు పడితే దెబ్బలు తగులు


చల్లనైన, తెల్లని


బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి


★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ నల్లదనమును. తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును.

★ శుభ్రమైన. తెల్లని బ్రిల్‌క్రీమును ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి. ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.

★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందు వలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీకు మీరే నిర్ధారణ పరచుకొండి



ఇతర ఉన్నతి పొందిన వారివలె వినూ మన్‌కర్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును




బహు ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్

BRL. 2968 (Tel.)

తా మానే జ్ఞానం లేదు. 'ఈ పిల్లల్ని ఎలా పెంచాలి' అని శ్రీపతికి మంచి పిల్లల్లో అమ్మే చికాకుపడుతూ, ఐస్ క్రీమ్ లా కాని ఏమైనా ఆప్యాయంగా తింటారు "నాకెందుకీ తెలుసు వాటిల్లో కలరాకు సంబంధించిన సూక్ష్మజీవులుంటాయని". శ్రీపతి మనస్సులో అగ్గి యిపోయేవాడు పిల్లలమీద.


"పిల్లలు ఇన్ని వెధవ వేషాలు చేస్తుంటే తన భార్య ఇవన్నీ పట్టించుకోకుండా తన పనులు చేసుకుంటూ ఉంటుంది. ఈ మనిషి తెలివి ఏమిటో! ఇన్నాళ్లుగా నాతో కాపురం చేస్తుంటే ఈ మాత్రం అర్థం చేసుకోలేకపోయిందా" అని శ్రీపతి లోపల్లోపలే భార్యమీద ఎంతో ఈర్ష్య పడుతున్నాడు. ఉండబట్టలేక ఒకనాడు "నాకేమో పోయినా నీకేం, ఏదైనా జబ్బు చేసి హాస్పిటల్‌కు పరుగెత్తవలసినవాణ్ణి నేను, డబ్బు పెట్టవలసినవాణ్ణి నేను. ఊళ్ళో అంతా పిల్లల్ని సరిగా పెంచలేనివాణ్ణని అనుకునేది నన్ను గాని, నిన్ను గాదుగా' అంటూ భార్యపైకి లేచాడు. ఆ తర్వాత తన నోటినిండి అనుకున్నాడు "ఇలా మాట్లాడినందుకు తన భార్య ఏం అపార్థం చేసుకుంటుందో, ఎవరితో, ఎక్కడికి వెళ్తుందో. తర్వాత ఈ పిల్లల్తో ఒక్కణ్ణే ఎలా వేగగలను" తొంగిచూశాడు కిటికీలోంచి భార్య పిల్లల పని చూసుకుంటుందేమోనని. అతని అనుమానం కాని ఆమె తీపి నుంచి పుట్టుకుని వంకొయ్యలు తిరుగుతూ శ్రీపతి మనసు కుదుటపడింది.

పిల్లల్లో ఎవ్వరికీ శ్రీపతి అంటే భయం లేదు. భక్తి అసలేదు గౌరవం అంతకన్నా లేదు. శ్రీపతి వస్తువులతో నిర్భయంగా ఆడేవారు. శ్రీపతి పొన్నవానికి సూర్యరశ్మిలో పెట్టి చేసుకునేందుకు గాను బక్కెట్లో పెట్టిన నీళ్ళు ద్రావంచేసేవాళ్ళు ఎప్పుడూ తెర వని శ్రీపతి పడకగదిలోని కిటికీని బాగా తెరచి పెట్టేవాళ్ళు నిర్భయంగా. పుంజే శ్రీపతి పడకనూ, బాగా పట్టిపెట్టుకున్న పుస్తకాలనూ ధ్వంసం చేసేవాళ్ళు. అంతా గమనించినా, శ్రీపతి వాళ్ళను నేను చెందుకూ ధైర్యానికి నోగమూసుకుని పూనుకుని వేచాడు.

"ఈ తరహా అంతా మారుతుంటే యింతి అధిదైవమైన పిల్లలు తప్పకుండా త్వరలో చనిపోతారనిపిస్తోంది. పరిశ్రమంలోని ఆనందాన్ని ఒక్కనాడైనా తను అనుభవించ లేదు. ఒక్క ముద్దూ, ముచ్చటా తీరలేదు ఈ పిల్లల్తో" అని చింతిస్తుంటాడు శ్రీపతి. ఇంట్లో జరిగే ప్రతి చిన్న విషయంగానూ కల్పించుకుని అఖరకు "నా మాట ఎవ్వరూ వినరేం" అని నెత్తిన చేతులు పెట్టుకుని కూర్చుంటాడు.

* * *

ఒకనాడు పెద్దకొడుకు సురేష్ "అమ్మా



కంచి కైలాసనాథాలయ గర్భగృహంలోని శివుడు.

ఫొటో: పి. గురుమూర్తి.

నాన్నను తన పనికో తిన్న మానుకో మని మా విషయాల్లో ఎంగకూ అడ్డం అంతవసరమేం" అన్నాడు శ్రీపతి వినేటట్టుగా.

"ఎవరైనా లేకుంటే కృష్ణరావు అను కుంటూ మా కూతుళ్ళల్లిగాని" కూతురు గీత, తాళం వేసింది అన్నయ్యకు.

శ్రీపతి విన్నాడు ఏంచేస్తాడు? అసలు ఏం చేయగలడు? గోసుమాత్రం గిల్లు కున్నాడు పిల్లలతో మాట్లాడే అవకాశమే రాదు అసలా వచ్చినా, మాట్లాడేందుకు చెప్పలేడు.

పెద్దబ్బాయి సురేష్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు వాడు రోజూ కాలేజినుంచి సాయంకాలం యింటికి తిరిగి వచ్చేంతవరకు ఉండే దశ దేశగాలు టుంది శ్రీపతికి 'ఎక్కడ షాక్ కొట్టి చచ్చిపోతాడోనని". ఒకనాడు తెగించి చెప్పాడు కూడాను "ఒరే నాన్నా - ఆ ఎలక్ట్రికల్ యింజనీరింగు వద్దురా సివిల్ యింజనీరింగు చదువు అది ఎంతో అపాయం నాయనా ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలీదు కదా" కొడుకు వినిపించుకోకుండానే వెళ్లాడు.

# ★ నిత్యశంకితుడు ★

"అమ్మాయ్, గీతా, నీవు రోజూ ఆ కాలేజికి బస్సులో ఎందుకెళ్ళావ్ తల్లీ. బస్సునిండా జనం వుంటారు. వాళ్ళ దగ్గర ఏమేం జబ్బులుంటాయో మనకి తెలీదు. నేఁ కింత యిస్తామని ఒకరిక్షా కుదుర్చుకో అమ్మా" అన్నాడు నెమ్మదిగా. "బస్సుల్లో పోయే వాళ్ళంతా చస్తున్నారా నాన్నా. నీకెందుకు మాగొడవ" అంటూ ఎత్తుమడమల జోళ్ళు టకటకలాడిస్తూ వెళ్ళింది. "యీ జోళ్ళొకటి నా ప్రాణానికి. వాటిమీద సరిగ్గా బ్యాలెన్సుగా నడవాలి లేకుంటే జారిపడి కాలు బెణుకుతుందేమో." అనుకుంటూ శ్రీపతికూలబడాడు కుర్చీలో.

వీళ్ళకి చెప్పి లాభంలేదు. అంతకంటే చూస్తూ వూరుకుండటమే మేలు. జరగాల్సింది జరగక మానదు. శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. అంతా ఆ భగవంతుడి దయ. ఆ ఏడుకొండలవాడి కరుణ. "వెంకటేశ్వరస్వామీ - మా పెద్దవాడికి ఎలక్ట్రికల్ యింజనీరింగు కోర్సు ఏలాటి అపాయం రాకుండా పూర్తయితే, మాగీత పెళ్ళయి ఒక యింటిదైతే, మా చిన్నవాడికి ఇంగ్లండ్ చదువుకు గవర్నమెంటు స్కాలర్ షిప్ రాకుండాపోతే, పత్నీ సమేతంగా నీదర్శనం చేసుకుని, నేను మాత్రం తల నీలాలు సమర్పించుకుంటాను స్వామీ—" శ్రీపతి మనసులో ప్రార్థించాడు. "పిల్లలు పెద్దవాళ్ళయి వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగి ఎవరిదారిన వాళ్ళు పోతే, వార్ధక్యంలోనైనా జీవితం శాంతంగా గడపగలను గదా" అని శ్రీపతి ఆశ, ఆశయం.

చదువు పూర్తయి సురేష్ గవర్నమెంటు ఉద్యోగి అయాడు. గీతకు పెళ్ళయి అత్తారింటి కెళ్ళింది. చిన్నకొడుకు వేణు పెద్ద చదువులకోసం ఇంగ్లండు వెళ్ళాడు. అబ్బా!! యికనేం!! "ఏమేవ్! యిక మన వానప్రస్థాశ్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది గదూ" అన్నాడు శ్రీపతి భార్యనుద్దేశించి.

* * *

కాని, కొద్ది రోజుల్లోనే తెలుసుకున్నాడు శ్రీపతి, తాను పొరపాటుపడ్డానని. "నేనెంత తెలివిమాలిన వాడిని. పిల్లలు దగ్గరైనా వుంటే చూచి తృప్తిపడేవాడిని. వాళ్ళు కులాసాగా వుంటే తన కంతకంటే ఏంకావాలి? వాళ్ళకు సేవంటే లెక్కలేక పోతేనేం? వాళ్ళు జబ్బుపడితే సేవజేస్తూ, కష్టాలువస్తే సలహాలిస్తూవుంటే ఎంత బావుణ్ణు! అయినా పిల్లలుగదూ. వాళ్ళకు పెద్దవాళ్ళు చెప్పే మాటలూ, చేసే చేష్టలూ, అన్నీ వింతగానే వుంటాయి. తన బిడ్డలు గాబట్టే తిన్నన్నారు. ఇంకెవరైనా అయితే ఎందుకంటారు?"...శ్రీపతి మనసేం బాగుండలేదు.

రోజంతా కంటికి కనుపించని పిల్లల్ని గురించి దిగులుపడటమే శ్రీపతి పని. "వాళ్ళకు అంతా సదుపాయంగా అమరిందో లేదో! గీతకు అత్తారింట్లో ఎలా వుందో? భర్త సరిగా చూస్తున్నాడో లేదో? చూస్తాడులే! చూడకుండా ఎందుకుంటాడూ... చదువుకున్నవాడే కావాలని కోరుకుంది గా! ఇక వేణు—దేశంగాని దేశంలో చలి కెలా బాధపడుతున్నాడో ఇక్కడ ఎప్పుడూ - వేసవికాలంలో గూడా దుప్పటి బిగించి పడుకునేవాడు. పాపం! తెలుగు మాట్లాడేవాడే వుండడుగా ఆ పాడు ఇంగ్లండులో. ఏంజేస్తున్నాడో ఏమో! పిచ్చికుంక!!

పెద్దవాడు సురేష్ ఒట్టి అర్భకుడు. అమిత బలహీనుడు. ఆరోగ్యం గురించి శ్రద్ధలేదు వాడికి ఎప్పుడూ చిరుతిండి అలవాటు. గర్భిణీస్త్రీలాగా ఏ వస్తువైనా తినాలని ఆశ. ఊరగాయలంటే భలే యిష్టం. సంవత్సరం పాటు నిలవుండేవి గదా. వాటిలో చెడు సూక్ష్మ జీవులు చేరవని నమ్మకం ఏమిటి? కాని, వాడికా ఊరగాయలంటే ప్రాణం. బీచిలో అమ్మే "తేంగా మాంగా బట్టాణీ" మొదలు రోడ్డుమీద అమ్మే కాల్చిన మొక్కజొన్న కంకులు వరకూ తింటూంటాడు.

శ్రీపతి ఎన్నిసార్లో చెప్పిచూచాడు, ఒరే! అబ్బాయ్ ఈ అడ్డమైన తిండీ తినకు. హాయిగా భోంచేయ్. అన్నంలోకి ఆకుకూరలే ఎక్కువగా వాడు. వాటిల్లోనే ఎన్నో విటమిన్లు వున్నాయి ఇనుమూ వుంది. బలానికి బలం. చవుకకి చవుక" అని నెత్తిన నోరు పెట్టుకు చెప్పాడు. కాని ఎవరు వింటారు? శ్రీపతి మాటంటే ఆ యింటో ఎవరికి లెక్క? జ్యేష్ఠపుత్రుడు సురేష్ ఆ చెవితో విని, యీ చెవితో వదిలేసేవాడు.

"కాని, యిప్పుడో, వాడిని అడిగేవాళ్ళు లేరు. సంపాదిస్తాడు. వెధవ చిరుతిండ్లన్నీ తింటాడు. మూలబడతాడు. నాకు తెలుసు. వీడికి తప్పకుండా జబ్బు చేస్తుంది. చచ్చిపోతాడు. కాని వెధవది, ఎందుకు అలాంటి ఆలోచన—ఏడుకొండలవాడా! వాడ్ని రక్షించే భారం నీదే" శ్రీపతికి కళ్ళ నీళ్ళ పర్యంతం అయింది. తాను చనిపోయిన తర్వాత కొరివి బెట్టాల్సినవాడు. తన ఆత్మశాంతికి ప్రార్థించవలసినవాడు. తన తర్వాత ఈ యింటికి తలంతటివాడు. వాడు చనిపోతే ఎలా మరి?

తన మాట చెవిని బెట్టడని తెలిసీ, సురేష్ ఆహారంపట్ల, ఆరోగ్యంపట్ల జాగ్రత్తవహించమని ఎన్ని ఉత్తరాలో వ్రాశాడు. ఏ మాసంలో ఎలాంటి కూరగాయలు వాడాల్సింది, ఫలానా ఋతువులో దినానికి రెండుమార్లు స్నానం అవసరమా? లేక ఒక్కసారే చాలా? భోంచేసే చెయ్యికడుక్కున్న తర్వాత ఒకగ్లాసు నీళ్ళు త్రాగినందువల్ల ఉపయోగము లేదా? "మధ్యాహ్న భోజనమైన తర్వాత కొంచెంసేపు కూర్చోవాలి, రాత్రి భోజనం తర్వాత ఒక మైలుదూరం నడవాలి" అన్నది ఎంతవరకు నిజం? మధ్యాహ్నం, రాత్రీ కూడా పెరుగు వాడవచ్చా?... ఇలాంటి విషయాలమీద తర్కిస్తూ జాబుల రూపంలో వ్యాసాలు వ్రాసి పంపేవాడు శ్రీపతి కుమారుడికి. "వాడు ఈ జాబులన్నీ చదివాడా? చదివినా ఎంతవరకు ఆచరణలో పెట్టాడు?" అన్న సందేహం ఎప్పుడూ శ్రీపతిని వదిలిపెట్టలేదు. "పగలంతా ఆఫీసులో పనిచేసి, రాత్రి ఇంత పెద్ద జాబులు చదువుతూ నిద్ర పోగొట్టుకోవడం లేదు గదా. ఇకమీద చిన్నజాబులే వ్రాయాలి" అనుకున్నాడు. కాని, ఒకటి మాత్రం నిజం. శ్రీపతిని పట్టి పీల్చి, పిప్పిచేసి పారేస్తున్న భయం అదే.

**END GREY HAIR**
(GOVT REGD).
రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము యిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0; 3 సీసాలు రు. 12-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు.
Guarantee Supplied on Special request.
GENERAL LABORATORIES,
(P. W) P. O. Rajdhanwar (H. Bhag).

బొల్లి
మహాపొడ. సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స
క్యాటలాగు సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కో రిజిష్టర్డ్
భాస్కరాశ్రమము
గోపాలపురం
తూర్పుగోదావరిజిల్లా

ఏదో ఒకనాడు "మీకొడుకు సురేష్ చని
పోయాడు" అనే జాబును అందించివెళ్తాడు
పోస్టుమన్. అందుకనే పోస్టు జవాను వచ్చే
వేళకు ఆత్రంగా గుమ్మంవద్దకు వెళ్తాడు.

పెద కొడుకును గురించిన విషయాల్లో సగమతిమాతున్న శ్రీపతికి మిగతా పిల్లలవల్లనైనా మనశ్శాంతివుందా అంటే అదీలేదు కుమార్తె గీతను గురించి ఆలోచిస్తుంటే శ్రీపతికి మనశ్శాంతి మచ్చుకైనా వుండదు. గీత ఎవ్వరిమాటా వినే మనిషికాదు. తన మతి మేదో తనకే. పైగా తలపొగరు జీవితమంటే ఆపిల్ల కర్థమైంది బహు కొద్ది అసలు వచ్చిన చిక్కల్లా అంటే... గీతకు పన్నెండేండ్ల వయస్సప్పుడు 'లైలా మజ్నూ' సినిమా చూచింది. అప్పుడు మొదలయింది ఆమెలో ప్రేమాన్వేషణ ప్రేమకోసం ప్రాణాలివ్వగలవాళ్లే ను ప్రేమిస్తానంటుంది స్నేహితురాళ్ళతో అలాంటి వాడే దొరికితే, అవసరం వచ్చినప్పుడు తను గూడా ప్రాణాలిస్తానంటుంది ప్రేమఅంటే లైలా, మజ్నూలకేననీ, మిగతా సినిమాల్లో దంతా అంతాగొప్ప ప్రేమ కాదనీ లెక్క వేసుంది కాని, పెళ్లయ్యేలోపుగా "దేవదాసు' విడుపల కాలేదు అది చూచివుంటే ఆమెలోని ప్రేమపిపాస ద్విగుణీకృతమయ్యేదే.

హైస్కూలు చదువు పూర్తిచేసి, కాలేజిలో ప్రవేశించిన తర్వాత కుమారి గీత యొక్క కార్యకలాపాలు చూచాయగా తెలిశాయి శ్రీపతికి ఒళ్ళంతా కంపరం బయల్దేరింది ప్రతిరోజూ, గోమను శిల్పాలు చిత్రించబడిన కార్డులూ, నీలంరంగు కవర్లలో వచ్చే ప్రేమలేఖలూ చూచి "ఈవూళ్లో ఒక్క స్త్రీల కళాశాల వుంటే ఎంత బాగుండును" అనుకొని నిట్టూర్పు వదిలేవాడు. మనస్సు నాపుకోలేక ఆమెతో ఆ ప్రేమలేఖల విషయం కదిపితే "నేనేం యింకా చిన్నపిలను కాను. నా మంచి చెడ్డలు నాకు తెలుసు. ఇలాంటి ప్రేమలేఖలవల్ల నాకు వచ్చే అపాయమేమీ లేదు. పైగా నాకదో సరదా. ఈ వీధిలో యింకే అమ్మాయికీ యిన్ని జాబులురావు అది నాకెంతో గర్వకారణం ఇలాంటి వాటికి నీవు అడ్డు తగిలే నేనీ యింటోంచే వెళ్ళిపోతాను" అని ఏకధాటిగా గడగడ సినిమాలో లాగా చెప్పేసింది. శ్రీపతి, ముఖం ఆముదం తాగిన పర్యంతమయింది.

ఒకనాడు కాలేజిలో చెట్టుచాటున నిలబడి రహస్యంగా కుమార్తెను గమనిస్తూన్న శ్రీపతిని కనిపెట్టేసింది గీత ఆరోజురాత్రి యింట్లో విషయం రేకెత్తింది. తిరగబడింది. 'నువ్వు తండ్రివి కావు నేను బిడ్డను కాను. నీకంటే ఆ 'లైలా' నా స్నేహయం" అన్నది 'నాకూ ఆత్మగౌరవం వుంది. అసలు నేను ఎవడితోనైనా లేచిపోయినప్పుడు గాని నీకు



# నిత్యశంకితుడు

బుద్ధిరాదు" అని ఘంకామీద దెబ్బ కొట్టకుండానే కొట్టినంత ఘాటుగా చెప్పింది. శ్రీపతి గడ గడ లాడాడు. భూమి తన చుట్టూ తాను తిరిగి, సూర్యుడి చుట్టూ చంద్రుడిచుట్టూ, శ్రీపతిచుట్టూ గూడా తిరుగు తున్నట్టుగా ఫీలయ్యాడు.

"నిజంగానే గీత ఎవడితోనైనా లేచి పోతే నలుగురూ నన్ను చూచి నవ్వుతారు. అనుగో ఆ శ్రీపతి కూతురే వాడితో లేచి పోయింది అని నన్ను వేలెటి చూపుతారు అప్పుడు సంఘంలో తలెత్తుకుని తిరిగేందుకు నాకు తిలంటూ ఒకటి వుండీ లేనివాణ్ణవుతాను. సురేష్ చనిపోయినా భరిస్తాను గాని, గీత లేచిపోవడం భరింపజాలను, భరియింపజాల, ముమ్మాటికీ భరింపజాలను" అని వాపోయాడు.

ఇప్పుడు గీత పెళ్ళయి, ఎన్నో మైళ్ళ దూరంలో భర్తతో కాపురం చేస్తున్నా గూడా శ్రీపతి యింకా పోతూనే వున్నాడు గీత తన్ను సంఘంలో తలెత్తనీయకుండా చేస్తుందేమోనని తన కళ్ళెదుట వుంటే ఆమె మనస్సును ఎవ్వరిమీదా మళ్ళనీకుండా, ఆమె పోకడలు, ఆమె చిహ్నాలు అన్నీ గమనించి కాపలా కాస్తుండేవాడు, ఆమెను ఎవరితో లేచి పోనీకుండా చుట్టూ వలపన్ని కూర్చునేవాడు.

కాని యిప్పుడు శ్రీపతి అసహాయుడు. ఏంచేయగలడు? ఉత్తరాలు రాయడం తప్పితే ఆదర్శగృహిణి విధులూ - కర్తవ్యాలూ, ఆదర్శగృహిణికి సంఘంలోగల స్థానం, ఆమెకూ సంఘానికిగల సంబంధం, భారత నారియొక్క ముఖ్య లక్షణాలు—సీత, సావిత్రి అనసూయలాంటి పరమ పతివ్రతలను ఉదాహరణలిస్తూ వ్రాశాడు.

భోంచేసేప్పుడూ, భార్యతో మాట్లాడేప్పుడూ శ్రీపతి మనస్సు యింగండులో చదువుతున్న వేణుమీదికిపోయేది "ఏమేవ్ యింగ్లీషు కోడలిచేత కోపరికం చేయించుకునేందుకు సిద్ధంగావున్నావా?" అని శ్రీపతి అంటే భార్యకు అర్ధంగాక అయోమయంగా చూచేది. "ఇంగ్లండు వెళ్ళినవాళ్ళు అంతా అంతేనే వచ్చేప్పుడు ఒక పిల్లను వెంటేసుకొస్తారు మనవాడుమాత్రం తీసుకురాకుండా వుంటాడేమిటీ?" అని తమాషా కన్నట్టుగా అనేవాడు. కాని కంఠం బొంగురు పోయేది హృదయాన్ని ఎవరో అంపంతో కోస్తున్నట్టుండేది

నిజంగా వాడు దొరలపిలని పెండ్లాడితే కుటుంబగౌరవం ఏంకావాలి? చిన్నప్పుడు శ్రీపతి తల్లి చెప్పేది, "మీ నాన్న కుటుంబ గౌరవాన్ని నాశనం చేశాడు. నీవూ ఆయనలా కాకుండా కుటుంబ గౌరవం నిలబెట్టాలి నాన్నా". ఇప్పటి వరకు శ్రీపతి నిలబెట్టాడనే చెప్పాలి. తల్లి బ్రతికుంటే ఎంత సంతోషించేదో!! కాని తన చిన్నకొడుకువల్ల వంశగౌరవము నాశనమౌతుంది. ఇలంతా మూలకూడౌతుంది. వాడూ, ఆ దొరసానీ, ఇంట్లో కులుకుతూ ఉంటే తను చూస్తూ ఉండాలి అసలు వేణును ఇంగ్లండుకు పంపడంలోనే వుంది తన పొరపాటు జీవితాంతం ఈ కళంకంతో బ్రతకాలి. వాణ్ణి అక్కడికిపోకుండా నిలిపేటంత ధైర్యము ఆరడుగులవాడు తనకివ్వలేదు ఆ సీమకోడలికి మామగార్నయేకంటే సన్యాసం పుచ్చుకుని ఇప్పుడేవెళ్ళి తిరుపతి కొండలమీద తపస్సు చేసుకోవచ్చు. వెధవ స్కాలర్ షిప్ ఒద్దు అని మొరపెట్టుకున్నా ఆ ఆపదమొక్కులవాడు కరుణిస్తేగా! కుటుంబగౌరవంతో పోల్చుకుంటే ఈ గవర్నమెంటు స్కాలర్ షిప్ అనగా నెంత? శ్రీపతి చింతించి, చింతించి, చివరకు ఉత్తరం రాయడం మొదలెటాడు.

"అబ్బాయీ, దేశంగాని దేశంలో వున్నావు. అక్కడ మోసగాళ్ళూ, మంత్రగాళ్ళూ వుంటారని విని కిడి. దుష్టులకు దూరంగా వుండు వాళ్లతో పిళ్లతో కలిసి డాన్సులకూ, పార్టీలకూ పోకు. ఒకసారి వంశగౌరవానికి మచ్చతగిల్తే దాన్ని చెరిపేయడం మనతరంగాదు" ఇలా జాబులు రాయడం అలవాటయిపోయింది శ్రీపతికి

* * *

"ఎటూ సురేష్ చనిపోతాడు. గీత ఎవడితోనో లేచిపోతుంది. వేణు దొరలపిలనే పెండ్లాడ్తాడు. వీటిల్లో దేన్నీ నేను ఆపలేను. జరిగేది తప్పక జరిగితీరుతుంది గౌరవముపోయేది ఖాయం తర్వాత గతేమిటి? చనిపోయిన మా అమ్మ ఆత్మకు శాంతి లభిస్తుందా?" ఈ ఆలోచనలు శ్రీపతి మెదడులో ఒకదాని వెంబడి ఒకటి పుట్టుకొస్తున్నాయి. మానసికంగా ఎంతో బాధపడుతున్నాడు. 'నవ్వు' అనేది శ్రీపతిలో ఏనాడో మాయమైంది. కలగాపులగంగా నెరుస్తున్న వెంట్రుకలు యిప్పుడు రంగుమారి తలకు తెల్లటి రంగును తెచ్చాయి.

ఆ పైన శ్రీపతి జబ్బుపడ్డాడు. డాక్టర్ని పిలవక తప్పలేదు. ఇంటి డాక్టరు పరీక్షించాక, ప్రత్యేక నిపుణులుకూడా వచ్చి చూచారు జబ్బు ఫలానా అని ఎవరూ తేల్చి చెప్పలేకపోయినా, శారీరకంగా శ్రీపతికుండే బలహీనత, మానసికంగా ఆయన పడుతున్న క్షోభ కలసి మనిషిని యిలా కృంగదీస్తున్నాయని డాక్టరు తేల్చి చెప్పారు. "మీ రేవిషయాన్ని గురించీ ఆలోచించవద్దు. దేన్నిగురించీ విచారించవద్దు" అని డాక్టరు చెబితే "సరే" అన్నాడు శ్రీపతి. కాని అలా వుండగలగడం శ్రీపతికి యీ జన్మలో సాధ్యంగాదు. క్రమంగా శ్రీపతి మంచంలోపడి యీ భయాలకీ. అనుమానాలకీ పూర్తిగా దాసుడయిపోయి 'దాసోహం' అన్నాడు.

కష్టాలన్నీ ఒక్కరికే ఒక్కసారిగా నే ముంచుకొస్తాయి తగిలిన వేలుకే తగులుతుంది దెబ్బ శ్రీపతి తన బిడ్డల్ని గురించి యిన్నాళ్ళూ కనిన కలలు యీనాటికి నిజమయ్యాయి ముగ్గుర్ని గురించీ వార్తలు చేరాయి శ్రీపతి భయాలూ, అనుమానాలు అంతమయే కాలంవచ్చింది ఆ వార్తలు భర్తకు తెలియనిస్తే తనకు పసుపూ, కుంకుమా కరువవుతాయేమోనని భయపడింది శ్రీపతి భార్య కాని, ఆ వార్తలు తెలుసుకోనేందుకు ఆయన ఎంతగా తపించి, కృశించి, నశించిపోతున్నాడో కళ్ళారా చూస్తూ ఆ యిల్లాలు యింకా దాచలేకపోయింది. "ఏమైతే అయిందికాని"యన్నుని నెమ్మదిగా భర్త మంచంవద్దకెళ్ళి ఒకటే గుక్కలో చెప్పేసింది.

"జరగవలసినవన్నీ జరిగిపోయాయి వేణు దొరల పిల్లని పెండ్లాడాడు. గీత కారు డ్రైవరుతో లేచిపోయింది సురేష్ చనిపోయాడు"

శ్రీపతి చీదరించుకున్నటు పెట్టాడు ముఖం. చిన్నప్పుడు వాళ్ళనాన్న త్రాగి వచ్చి అమ్మను కొడుతుంటే నాన్ననుచూచి అలా చీదరించుకునేవాడు. ఇప్పుడు తన బిడ్డల్ని తలుచుకుంటుంటే తన నాన్నకూడా జ్ఞాపకమొచ్చాడు వీళ్ళంతా వంశాన్ని నెరిపేందుకే పుట్టారు ఆపనవుతుండగానే ఎవరిదోవన వాళ్లు వెళ్లారు. మరుక్షణంలో శ్రీపతి నిద్రపోయాడు. ఒకటే నిద్ర. మర్నాడు మధ్యాహ్నం వరకూ లేవలేదు. ఇన్నాళ్ల తర్వాత శ్రీపతి సుఖంగా నిద్రపోవడం యిదే మొదటిసారి

"ఇక బ్రతకడు" అని నిశ్చయించుకున్న వాళ్ళకు ఆశ్చర్యం కలిగేట్టు శ్రీపతి బాగా ఆరోగ్యవంతుడయ్యాడు. వీధి వరండాలో జింక చర్మంమీద కూర్చుని రామాయణం పఠిస్తున్నాడు రోజూ కాని శ్రీపతికి యీనాటికీ తెలియని విషయమేమంటే "మానవుడు ఏ విపత్తును తలచి బాధపడుతుంటాడో, ఆ విపత్తే అతన్ని బాధనుండి విముక్తి చేయగలదు" అన్న విషయాన్ని గ్రహించ లేదు.

శ్లోకం చదువుతూ మధ్యలో అపి "ఏమేవ్" అని పిలిచాడు. "ఇక మనం జీవితాన్ని హాయిగా గడిపేయగలం ప్రతిబంధకాలంటూ ఏమీ లేవు. రేపే తిరుపతికి బయల్దేరివెళ్ళి, ఆ వెంకటేశ్వరునికి మొక్కుబడి చెల్లించాలి" అంటూ మళ్ళీ చదువుతున్నాడు రామాయణం.

(ఆంగ్ల కథ ఆధారంగా)